జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 19 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6



## కీర్తి ప్రతిష్టలను పెంపొందించేది చదువు మాత్రమే

- మిస్ట్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ

ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి ):** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు కళాశాలలో వివిధ విభాగాలలో,విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు మిస్ట్ వుమెన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్స్ దాసరి రంజిత్ ,యు. శ్రీరాం, డి.సుధాకర్, లైఫ్ కోచ్ బి.సంపత్ ల ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ కార్యక్రమమును నిర్వహించినాము అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని. హరికృష్ణ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమములో మెంటార్స్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు

మిగతా 2 లో...



### అడవులను పెంచుతూ...

## వన సంపదను ప్రతి ఒక్కరూ కాపాడాలి..

- సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు
- సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు
- నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి.

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్

మిగతా 2 లో...



### అర్హులైన నిరుపేదలందరికీ

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నిధులు జమ
- తిరుమలాయ పాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18,ప్రజాజ్యోతి:** అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం తిరుమలాయ పాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు. మేకలతండ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్కపేట గ్రామంలో 10లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రి

మిగతా 2 లో...

## రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తాం..

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2 లో...

## నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఒకసారి చేసిన పొరపాట్లను మరో సారి పునరావృతం చేయవద్దు
- ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి
- ఖమ్మంలో నిట్, ఐఐటీ విద్యార్థినుల కొరకు తొలి మైనారిటీ సొసైటీ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్
- ఖమ్మం టి.జి.ఎం.ఆర్.జె.సి. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



6 లో...

# కీర్తి ప్రతిష్టలను పెంపొందించేది చదువు మాత్రమే: ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి... )

వ్యక్తిత్వ వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు పాజిటివ్ థింకింగ్ ను అభివృద్ధి పరచుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించ గలుగు చున్నారని, అదేవిధంగా చాలామంది విద్యార్థులకు వారి యొక్క ఉన్నత చదువు పూర్తయిన వెంటనే మంచి ఉత్తీర్ణత శాతం ఉన్నప్పటికీ కమ్యూనికేషన్ స్కిల్స్ (భావవ్యక్తీకరణ) వ్యక్తపరచడంలో వెనకబడటం ద్వారా,ఉన్నత ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారు అని అన్నారు . అందు వలన ప్రతి విద్యార్థిని ,విద్యార్థి చక్కటి భావవ్యక్తీకరణ ఎలా వ్యక్తపరచాలో చక్కటి టిప్స్ తో వివరించారు. అదేవిధంగా విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొన్నప్పుడు భయం లేకుండా ధైర్యంతో వాళ్ల యొక్క భావవ్యక్తీకరణను ఎలా వ్యక్తపరచాలో వివరించారు. కొంతమంది విద్యార్థులను స్టేజి పైనుండి మాట్లాడించి వాళ్ళ యొక్క భావవ్యక్తీకరణలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తించి నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను ప్రణాళిక బద్ధంగా అభ్యసించి,చక్కటి ప్రాక్టికల్ నాలెడ్జి మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ను నేర్చుకొని మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి ,గౌరవ అతిథి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద , తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివి ప్రభుత్వ ప్రైవేటు రంగంలో మంచి కొలువులు సాధించాలన్నారు అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి ఆర్థిక వనరులుగా ఎదగాలన్నారు తద్వారా దేశానికి రాష్ట్రానికి మంచి కీర్తి ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమం ముగింపు తరువాత కళాశాల యాజమాన్యం హాజరైన ముఖ్య అతిథులను ఇన్స్పైర్ అండ్ ఇగ్నిటీ ఫౌండేషన్ డైరెక్టర్స్ నుసన్మానించినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తుకు మంచి దిశా నిర్దేశం చేసి చక్కటి ప్రణాళికతో ఎలా చదవాలి, అనే అంశంపై తగు సూచనలు, మెలుకులను చెప్పిన అతిథులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, మిస్ట్ ఉమెన్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ టి పద్మజ్యోతి, వివిధ విభాగాల అధిపతులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తాం..

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**నేలకొండపల్లి ,సెప్టెంబర్. 18 ( ప్రజా జ్యోతి ):** నేలకొండపల్లి,మండలం రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపనల పర్యటన సందర్భంగా మంత్రి,వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో నీటి శుద్ధి యంత్రం ( ఆర్వో ప్లాంట్) ఏర్పాటునకు,ప్రహరీ గోడ తక్షణ నిర్మాణానికి మంత్రి హామీ ఇచ్చారు.రెండో విడతలో అదనపు గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఈ దిశగా మంత్రి ఆదేశాలు జారీచేశారు.బాగా చదువుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.వసతి గృహ సమస్యలను వసతి గృహం సంక్షేమాధికారి ఎం.ఏ రవూఫ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# అడవులను పెంచుతూ, వనసందనను ప్రతి ఒక్కరూ కాపాడాలి





(మొదటి పేజీ తరువాయి... )

కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామా లను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రివర్యులతో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని,వెలుగుమట్ల, నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు.వీకెండ్స్ లో పిల్లలు అర్బన్ పార్కు వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని, దీని ద్వారా పార్క్ ఆదాయం పెరిగి పార్క్ నిర్వహణకు నిధులు ఉపయోగ పడతాయని అన్నారు. పార్కులో ఆనిమల్స్ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు మదర్ తెరిసా కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,గొల్లమూడి మధు, కాంగ్రెస్ నాయకులు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

(మొదటి పేజీ తరువాయి... )

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం – వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యా తండ వరకు 3 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, మంచినీటి పథకానికి 5.5 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ



యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వనవాసం నరేందర్ రెడ్డి, నల్లమల్ల ప్రతాప్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, పొట్ల కిరణ్, రామ సహాయం అరవింద్ రెడ్డి, లంజపల్లి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, ఇస్లావత్ ఎంటెక్ రవి, నల్లబెల్లి లింగన్న, గుగ్గిళ్ళ అంబేద్కర్, గోళ్ళ లింగయ్య, మోర విజయపాల్ రెడ్డి, మెంటం వెంకటేశ్వర్లు, రావుల వెంకటరెడ్డి, వరిగడ్డి సాగర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు డివిజన్ 18వ మహాసభలను జయప్రదం చేయండి

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్.




**నేలకొండపల్లి: సెప్టెంబర్. 18.( ప్రజా జ్యోతి ):** నేలకొండపల్లి.ఎస్ఎఫ్ఐ డివిజన్ 18వ మహాసభని జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల కార్యదర్శి నేర్రకంటి హరీష్అధ్యక్షతన స్థానికంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ.ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించాలని నానాటికి విద్యారంగా ప్రమాణాలు దిగజారుతున్నాయని, ప్రభుత్వం పాఠశాలలు, హాస్టల్లు సమస్యలు ఊబిలో కూరుకుపోయాయని, ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి,సారించాలని విద్యాశాఖ మంత్రినియమించాలని వెంటనే పెండింగ్లో ఉన్న 8000వేల కోట్ల స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ లేక ప్రైవేట్ ఇంజనీరింగ్ పీజీ ,డిగ్రీ ,ఫార్మసీ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజా పాలన అన్ని అధికారంలోకి వచ్చిన అధికార ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని, ప్రతి హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,ప్రతి తరగతి గదికి ఉపాధ్యులని నియమించాలని,గత 8 నెలలుగా పెండింగ్లో ఉన్న మేస్ కాస్మెటిక్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ప్రతి హాస్టలో స్కావెంజర్స్ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు, వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేస్తామని, వెంటనే పెండింగ్లో ఉన్న 8000 వేల కోట్ల ఫీజు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోతే స్థానిక ఎలక్షన్స్ లో అధికార పార్టీకి ఎదురు దెబ్బ తప్పదు అని హెచ్చరించారు,మరియు శుక్రవారం జరిగే పాలేరు డివిజన్ మహాసభకు అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్ ఎఫ్ ఐ, జిల్లా కమిటి సభ్యులు శీలం ఉమేష్ బోడా వెంకట్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు మద్రి సాయి, ప్రవీణ్ రాము మేధావులు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని తెలిపారు.

## మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సరుకులు వితరణ




**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి కి చెందిన మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పలు వితరణలు చేశారు. ఏపీలోని తిరువూరులో భగవాన్ శ్రీ రమణ మహర్షి అందులు, వికలాంగులు, అనాధ బాలల సేవ ఆశ్రమానికి సుమారు రూ..12,000 విలువైన 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపకుడు వెదుళ్ళ వీరబాబు మాట్లాడుతూ అభాగ్యులు, నిరాశ్రయులకు సేవా సంస్థండగా ఉంటుందని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు సాయం అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు యోగేశ్వరచారి, అభిద్, సాయి, బేబీ కృష్ణ, కల్పన, ఝాన్సీ, శైలజ, మమత, భాస్కర్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## మారణించిన కారేపల్లి హెడ్ కానిస్టేబుల్

- నివాళులు అర్పించిన ఎస్సై బి. గోపి పోలీసులు.



**కారేపల్లి, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి :** కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ ఇస్లావత్ శివ గురువారం ఉదయం మరణించారు. ఈ నేపథ్యంలో మృత దేహాన్ని మృతిని స్వగ్రామమైన రాజేశ్వరపూరం కు తరలించారు. మరణ వార్త తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బి.గోపి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తోటి పోలీసు సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## గడిపర్తి చిత్రపటానికి ఘన నివాళులర్పించిన ప్రముఖులు



**కారేపల్లి, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మోట్లగూడెం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గడిపర్తి శ్రీనివాసరావు ఇటీవల మరణించినారు. గురువారం ఆయన దశదిన కార్యక్రమాలు ఆయన స్వగ్రామం మొట్లగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సింగరేణి మండలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఇతర ప్రముఖులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపినారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,పెద్దబోయిన ఉమాశంకర్, ప్రముఖ లాయర్ నర్సింగు శ్రీనివాస్ రావు, బానోతు రామ్మూర్తి నాయక్ ,అడప పుల్లారావు, పొడుగు పెంటయ్య, ఎం డి హనీఫ్,మాజీ సర్పంచ్ సక్రామ్, టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్, తాటి సరోజ, బానోతు కుమార్, పప్పుల వెంకటేశ్వర్లు, తార చంద్, చెరుకూరి వెంకటేశ్వర్లు, మర్సకట్ల రోశయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు పోషణ బి ప డై భీ అంశాలుపై శిక్షణ పూర్తి

- సిడిపిఓ నిర్మల జ్యోతి.



**కల్లూరు సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):** కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు పోషణ్ బి పఢై భీ పై మూడు రోజుల శిక్షణ పూర్తయిందని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. స్క్రీన్ పై ప్రదర్శన చేసి శిక్షణ ఇవ్వడం పూర్తయింది అన్నారు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, టేకులపల్లి మోడల్ స్కూల్ లో శిక్షణా ముగింపు కార్యక్రమంలో నిర్మల జ్యోతి మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమం, అభివృద్ధి కొరకు ఐసిడిఎస్ రూపొందించిన నూతన విధానంపై టీచర్ల అందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా ప్రొజెక్టర్ సహాయంతో స్క్రీన్ పై ప్రదర్శించి వివరించామని తెలిపారు.గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు అందించే పోషక విలువలు కలిగిన ఆహారం, అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ చిన్నారులకు బోధించే విద్యా విధానం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రాల సేవలు లబ్దిదారులకు మరింత చేరువ అవ్వాలని మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రీ స్కూల్ బోధన విధానంలో ఆధునిక పద్ధతులు, తీసుకోవలసిన బలవర్ధక ఆహారం, నాణ్యమైన బోధన, వ్యాధి నిరోధక టీకాలు, పాటించవలసిన పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ లు రత్తమ్మ, నవ్య సూపర్వైజర్లు సంధ్యారాణి, సుజాత, భవాని, వెంకటమ్మ, సత్యవతి, రత్నకుమారి, రోజా, అనురాధ, మల్లీశ్వరి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషన్, టెక్నీషియన్ ల మొదటి వార్షికోత్సవ సమావేశం

**పెనుబల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మరియు టెక్నీషియన్ల మొదటి వార్షికోత్సవ యూనియన్ సమావేశం ఆదివారం మండల కేంద్రంలో యూనియన్ అధ్యక్షులు వాకా మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రైవేటు ఎలక్ట్రిషన్ అండ్ టెక్నీషియన్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లు భవనాలు, ఇళ్లు, పరిశ్రమలు మరియు ఇతర నిర్మాణాలలో విద్యుత్ వ్యవస్థలను, లైటింగ్, కమ్యూనికేషన్లు, నియంత్రణ వ్యవస్థలను స్థాపించడం, మరమ్మత్తు చేయడం లో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా 6 లక్షల నుండి 10 లక్షలు పెంచి అమలు చేస్తున్నందుకు గానూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే రాష్ట్రంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మరియు టెక్నీషియన్ల లను గుర్తించి ప్రభుత్వం తరపున వారికి గుర్తింపు కార్డులు, 50 సంవత్సరాలు నిండిన వర్కర్లకు పెన్షన్ లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మరియు టెక్నీషియన్ల అధ్యక్షులు జడల అంజయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలరాజ, షేక్ హసీం, షరీఫ్, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, పెనుబల్లి మండలం భవన నిర్మాణ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పెనుబల్లి మండలం ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మరియు టెక్నీషియన్ల అధ్యక్షులు వాకా మధు లతో పాటు యూనియన్ సభ్యులు వంగా శ్రీనివాసరావు, నాగుల శ్రీనివాసరావు, మరీదు సుబ్బారావు, దేశినేని దుర్గారావు, తడికమళ్ళ అనిల్, నాయుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఏఐ పై శిక్షణా



**కారేపల్లి, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పరిజ్ఞానంతో విద్యాబోధన చేస్తున్నట్లు డీడీ టీ డబ్ల్యూ ఎన్ విజయలక్ష్మి, ఏసీఎంవో ఎల్. రాములు అన్నారు. ఏఐ తో విద్యభోదించే గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఉసిరికాయ పల్లి ఆశ్రమ పాఠశాలలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీటీడబ్ల్యూ, ఏసీఎంవో లు మాట్లాడుతూ విద్య బోధనలో గిరిజన సంక్షేమ శాఖ నూతన ఒరవడిని తీసుకువస్తుందన్నారు. సులువైన బోధనకు ఏఐ వినియోగం అవశ్యకతను వివరించారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఏ ఐ పై నైపుణ్యత సాధించి తరగతి గదిలో అమలు పరచాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఏఐపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం పూర్తయింది అన్నారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు జే. గోపి, ఎస్.రమేష్, బి.బాల లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు బీ. ధర్మా, జీ.నాగరాజు, టీ. వెంకటరమణ, ఉపాధ్యాయులుఎం. బావు సింగ్, బీ. రాందాస్, బానుచందర్, రవి, సోమ్లా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 20న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్
- ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో ప్రొడక్షన్ ట్రైనిగా ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 20న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ ప్రభుత్వ ఐటిఐ.,టేకులపల్లి ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 సంవత్సరంలో పాస్ ఔట్ అయిన ఇంటర్ ఎంపీసీ,బైపీసీ, ఎం.ఎల్.టి., బ్రిడ్జి కోర్సు, ఫార్మా టెక్ అర్హత గల 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేలు ఉంటుందని అన్నారు.అంతేకాకుండా డిగ్రీ బి.ఎస్సీ చదువుకోవడానికి ఆర్థిక సహాయం, వసతి సౌకర్యం ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మొత్తం 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9154679103 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్ గా ఊటుకూరు సునీత



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి ):**సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలు ఊటుకూరి సునీత గురువారం స్వీకరించారు. ఈమె నల్లగొండ డిపోనుంచి పదోన్నతిపై వచ్చారు. ఈమె స్వస్థలం నల్లగొండ కాగా ఆ రీజియన్ లోని సూర్యాపేట, నార్కెట్ పల్లి, దేవరకొండ, నల్లగొండ డిపోలలో ఎం ఎఫ్ గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆమెకు అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఎం ఎఫ్ సాహితీ, వీబీఓ కిన్నెర ఆనందరావు, డిపో ఉద్యోగులు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. సత్తుపల్లి డిపోను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఉద్యోగులు, సిబ్బంది, ప్రయాణికులు ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. కాగా ఇక్కడ పనిచేసిన రాజ్యలక్ష్మి కొత్తగూడెం డిపోకు బదిలీ అయ్యారు.

## కే జీ బీ వీ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

- సెప్టెంబర్ 22 న చలో ఎస్పీడి ఈ కార్యక్రమం



**పెనుబల్లి సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి:**తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్(టి యు సి ఐ)ఆధ్వర్యంలో పెనుబల్లి మండలలో ఉన్న కేజీబీవీ యు ఆర్ ఎస్ ల దగ్గర గురువారం వర్కర్లను ఉద్దేశించి టి యు సి ఐ జిల్లా కోశాధికారి ఏ శరత్ మాట్లాడుతూ సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లు జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 కేజీబీవీలను వేలాది మంది వర్కర్లు, నాన్ టీచింగ్ వెట్టి పని చేస్తూ విద్యార్థిని విద్యాభివృద్ధికి దోహద పడుతున్న వర్కర్ల జీవితాల్లో వెలుగులు లేవు. దుర్భరమైన బతుకులు బ్రతుకుతూ కనీస వేతనాలకు నోచుకోకుండా అక్కులు లేకుండా పని చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు 2016 సమాన పనికి సమానమేతో ఇవ్వాలని తీర్పించిన ఒక పక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది జీతాలు ఉంటూ అదే పని రోజుకు 12 గంటలు 14గంటలు పని చేస్తున్న వీరికి మాత్రం 9750 జీతం ఇవ్వడం తగునా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, చిన్న ఉద్యోగులు పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఒక బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారా మాత్రమే తమ జీవితాలను మెరుగు చేసుకుంటారు. ఆ వెలుగులోనే సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమాన్నికి జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు , జ్యోతి కరుణ కోటిలింగం పద్మ కరుణకుమారి కృష్ణవేణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చావా భద్రమ్మకు నివాళులర్పించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్ర

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో చావా పుల్లయ్య సతీమణి చాలా భద్రమ్మ ఇటీవల మృతి చెందారు విషయం తెలుసుకున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గురువారం ముత్యాల గూడెం చేరుకొని చావా భద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,సీపిఎం పాలేరు నియోజకవర్గ కార్యదర్శి బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు, మల్లెల సన్మతరావు, సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శీను ,వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన కృష్ణ, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వేతనం కూడిన సెలవు మంజూరు చేయాలి : ఏఐటీయూసీ



**కల్లూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా మూడో మహాసభ సందర్భంగా వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని కోరుతూ మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావును ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ఫార్మినెంట్ చెయ్యాలి పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలి ఉద్యోగ భద్రత కనీస వేతనం 26,000 వర్తించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వ్యతిరేక భవిష్యత్తు పోరాటాల రూపకల్పన నూతన నాయకత్వాన్ని ఎన్నిక ఈ జిల్లా మూడో మహాసభలు నిర్వహిస్తు న్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు. కార్మిక సంఘాలను ఐక్య పోరాటాలు చేయడానికి ఈ మహాసభ వేదిక అవుతుందని వివరించారు. ఈ మహాసభకు మున్సిపాలిటీ కార్మికులు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు అధ్యక్షులు ఊడల కృష్ణ ,కార్యదర్శి వజేర్మియా ,సుధాకర్, చార్లెస్, చిన్న శీను జయమ్మ తదితరులు మేనేజర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు.

## ఐసిడిఎస్ పోషన్ బి పడాయి బి శిక్షణ సదస్సు

- టేకులపల్లి మోడల్ స్కూల్ విజయవంతంగా నిర్వహించారు




**పెనుబల్లి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**రాష్ట్ర ఐసిడిఎస్ డైరెక్టర్ ఆదేశాల తో పోషణ్ బి పడాయి బి శిక్షణ సదస్సులలో పౌష్టికాహారం ఆరోగ్యం విద్య అం శాల ఆధారంగా తల్లాడ కల్లూరు పెనుబల్లి మండలాల పరిధిలోని 102 మంది అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ నిర్మల జ్యోతి ఏసిపిడిఓ రత్తమ్మ సూపరిండెంట్లు రాజ్యలక్ష్మి మల్లే శ్వరి అనురాధ సుజాత భవాని మరియు టెక్నికల్ అసిస్టెంట్ పృథ్వి స్థానిక అంగన్వాడీ టీచర్స్ వెంకట పద్మ విజయమ్మ రత్నకుమారి పాల్గొన్నారు. చక్కని పాఠశాల వాతావరణ అందించి కార్యక్రమం విజయవంతం అవ్వడం లో సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి రూ పస్ ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా సన్మానించడం జరిగింది. నేర్చుకున్నా అంశాలను విద్యార్థులకు చక్క గా అనుసరించాలని ఈ సందర్భంగా అధికారులు ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఎం.జె.పి కూసుమంచి గురుకుల విద్యార్థులు



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి అసోసియేషన్ కబడ్డీ పోటీల్లో ఎం.జె.పి కూసుమంచి విద్యార్థులు ఎ.నాగరాజు 9వ తరగతి, యస్.విగ్నేష్ 10వ తరగతి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో విజయం సాధించి, రాబోయే 35వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు (నిజామాబాద్) ఎంపికయ్యారు.ఈ సందర్భంగా బీసీ గురుకుల ఆర్సిఓ సి.హెచ్ రాంబాబు మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థులకు ప్రేరణాత్మకమైంది. క్రీడలలో కృషి, పట్టుదలతో రాణించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ కనబరుస్తారని నమ్మకం ఉంది అని అన్నారు.ప్రిన్సిపాల్ పేరబోయిన మల్లయ్య, పీఈటీ నరసింహ, పీడి వెంకటరావుతో పాటు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది అందరూ విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

- హేమంత్ కుమార్, ఎండి తాజుద్దీన్



**తల్లాడ, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట అసోసియేట్ డీన్, డా.జె. హేమంత కుమార్, డా.కె.రవి కుమార్, డా.శిరీష సూచించారు. ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ద్వారా పంపిణీ చేసిన డబ్ల్యూ జిఎల్ 44, సిద్ధి వరినీ క్షేత్ర సందర్శనను గురువారం వ్యవసాయ అధికారి శ్రీ.తాజుద్దీన్ , ఎఈవో త్రివేణి లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడుల కోసం మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి అని, శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధ్యం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో వరిలో ఆశిస్తున్న బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కోసం ప్లాంటోమైసిన్ 40 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని, తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఎరువులు వేయడం ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, షేక్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్ట్ అందజేసిన పూర్వ విద్యార్థులు



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**కుసుమంచి మండల పరిధిలోని నాయకన్ గూడెం పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ లను గురువారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి బివి రామాచారి నాయకన్ గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రవీందర్ రెడ్డి అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన కిలారు రామారావు, కొండపల్లి జయపాల్ రెడ్డి 12వేల రూపాయలు ఖర్చుపెట్టి టై బెల్టులను సమకూర్చారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేస్తూ మానవతా విలువలను పెంపొందించాలని కోరుతూ పూర్వ విద్యార్థులను అభినందించారు అదేవిధంగా చేతన ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు బహూకరించబడిన టీవీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణకుమారి ఉపాధ్యాయులు రమాదేవి నరసయ్య నాగేందర్ భారతి మొదలగు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కేసు నమోదును ముక్తకంఠంతో ఖండించిన అఖిలపక్షం

- టీ న్యూస్ సాంబశివ రావు సాక్షి ఎడిటర్ ధనుంజయ్ పై కేసులు ఉపసంహరించుకోవాలి
- మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు
- మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్య వర్గ సభ్యులు హేమంత రావు
- అక్రమ కేసులు అనేవి మంచిది కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు
- కేసు ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు టియుడబ్ల్యూజే టి జె ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- టి యు డబ్ల్యూ జె టి జె ఎఫ్ ఆధ్వర్యంలో అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ఉద్ఘటన

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను కవరేజ్ కోసం వెళ్ళిన ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు,సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి లపై కేసు నమోదు చేయడాన్ని అఖిలపక్ష పార్టీ లు ముక్తకంఠంతో ఖండించాయి.తక్షణమే టీ న్యూస్ బృందంపై సాక్షి ఎడిటర్ పై కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పై అక్రమ కేసుల అంశంపై టీజిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి సమన్వయకర్తగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, బి ఆర్ ఎస్, టీయూడబ్ల్యూజే ఐ సి యు , న్యూడెమోక్రసీ ఇతర ప్రజా సంఘాలను నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త కవరేజ్ కి వెళ్లిన జర్నలిస్టులపై ప్రభుత్వం నిర్బంధాలు కొనసాగించడం తగదన్నారు. టీవీ ఛానల్ ను పత్రికలను భజన మీడియాగా మార్చుకున్నందుకు పాలకవర్గం ఇలాంటి నిర్బంధాలు ప్రయోగిస్తుందని విమర్శలు చేశారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులపై రచయితలపై దాడులు మరింత పెరుగుతున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వాస్తవమైన విషయాన్ని వార్తా కథనాలుగా రాస్తే తప్పేంటి అని వారు ప్రశ్నించారు.పాలకవర్గాలు మారిన జర్నలిస్టులపై నిర్బంధాలు యధావిధిగా కొనసాగుతున్నాయని భవిష్యత్తులో జర్నలిస్టులపై కేసు నమోదు చేయాలంటే భయపడేలా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంబ, నాగరాజు రాజేష్, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ లపై కేసులు ఉపసంహరించుకోకపోతే మరోసారి ప్రత్యక్ష ఆందోళనకు నిర్వహించాలని తీర్మానించారు.మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు స్వతంత్రంగా ఎదగాలనే మీడియా ఆలోచన నిర్బంధల ద్వారా లోపర్చుకోవాలని ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని రాష్ట్ర కార్యదర్శి పి .రంగారావు అన్నారు యూరియా వార్తలను వాస్తవమైన విషయాలను కవరేజ్ చేసినందుకు రాజ్యద్రోహం కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు.బిజెపి పాలిత ప్రాంతాలలో జర్నలిస్టులపై దాడులు మరింత పెరిగాయని ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే అదే ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. కేసును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బి హేమంతరావు గత ప్రభుత్వం హయంలో కొనసాగిన నిర్బంధాలే కాంగ్రెస్ హయాంలో కూడా కొనసాగుతున్నాయని సిపిఐ జాతీయ నేత భాగం హేమంత్ రావు అన్నారు. మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే కేసులు నమోదు చేస్తామని బెదిరించడం సరికాదన్నారు.బిజెపి పాలిత ప్రాంతంలో దాడులు ఎక్కువయ్యాయని, తెలంగాణలో యూరియా సమస్యను రాసిన నేతలపై రాజద్రోహం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యం కాదన్నారు.అక్రమ కేసులు మంచి సంప్రదాయం కాదు.పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జర్నలిస్టులపై మా ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడదని, ఒకవేళ అక్రమ కేసులు బనాయిస్తే అది మంచి సంప్రదాయం కాదని డిసిసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.దుర్గ ప్రసాద్ అన్నారు. గోపవరంలో యూరియా సమస్యను ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పాలని అత్యుత్సాహం తో రైతులను రెచ్చగొట్టినట్టు మా దృష్టికి వచ్చిందని రైతు స్వ హస్తాలతో రాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న అధికార పార్టీలో ఉన్న జర్నలిస్టుల పక్షానే తమ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.జర్నలిస్టుల పై వెంటనే కేసు నమోదు చేసే పద్ధతి మానుకోవాలి: రామ్ నారాయణ ఐ జె యు రాష్ట్ర కార్యదర్శిజర్నలిస్టులు అనగానే వెంటనే కేసు నమోదు చేసి చర్యలు మానుకోవాలని ఐ జె యు రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ అన్నారు. జర్నలిస్టులపై కేసు కుటుంబం మీదనే ప్రభావం ఉంటుందని,కానీ దాని ప్రభావం అధికార పార్టీకి అధికారులకు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.యూరియా కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాను అని అదే సందర్భంలో కేసులు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.యూరియా కొరత అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకె కేసులు బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు సకాలంలో రైతులకు యూరియా అందించే విషయంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలం అయిందని వాస్తవమైన విషయాలను ప్రసారం చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు.ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అడ్డుకునేందుకే మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు కేసులో నమోదు చేసిందని ఆరోపించారు.100శాతం కుట్రపూరితమైన కేసు నమోదు చేశారు.అడ్వకేట్ జె ఎ సి చైర్మన్ తిరుమల రావు రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్టుపై 100 శాతం కుట్ర పూరిత మైన కేసు నమోదు చేశారని అడ్వకేట్ చేసి చైర్మన్ తిరుమల రావు అన్నారు.గవర్నర్ ,దేశ ప్రధానిలపై దాడి చేస్తే నమోదు చేసే సెక్షన్స్ పెట్టి చట్ట విరుద్ధంగా నిర్బంధించే కుట్ర ప్రభుత్వం వైపు నుంచి జరిగిందని తక్షణమే కేసు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దుర్మార్గమైన చర్య అధికారంలో కి రాగానే మారిపోతారా సి పి ఎం కళ్యాణ వెంకటేశ్వరరావు యూరియా సమస్య కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులు పై కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఎం నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు అన్నారు.ప్రతిపక్షం నుండి అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ను నిర్బంధిస్తారా అని ప్రశ్నించారు. సిపిఎం సిఐటియు నిరంతరం జర్నలిస్టుల పక్షాన ఉంటుందని తెలిపారు.ఉన్నది ఉన్నట్లు రాస్తే ఉలుకెందుకు వృత్తిపరమైన ఆటంకాలు సృష్టిస్తే ఊరుకునేది లేదు.ఐ జె యు రాష్ట్ర నాయకులు మాటేటి వేణు గోపాల్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు,ప్రభుత్వ వైఫల్యాలను ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు వివరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతుందని ఐజెయు నేతల ప్రశ్నించారు.బాధ్యత కలిగిన జర్నలిస్టులకు వృత్తిపరమైన అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని తిరుగుబాటు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.జర్నలిస్టుకు ఎక్కడ అన్యాయం జరిగిన తుది పోరుకు ఐజె యు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.జర్నలిస్టుల రక్షణ చట్టం తేవాలి.కనకం సైదులు చైర్మన్ స్థంబాద్రి మ్యూచివల్ కో – ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాస్తవమైన విషయాలు టెలికాస్ట్ చేస్తే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు పోలీసులు ఇతర రాజకీయ నాయకులు స్నేహపూరితంగా వ్యవహరిస్తూ దాడులు కేసులు పెడుతున్నారని. తక్షణమే జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వానికి నష్టం బొల్లం శ్రీనివాస్ కార్యదర్శి వార్త కవరేజీ విషయంలో ఏకపక్షంగా ఆలోచిస్తూ జర్నలిస్టులపై కేసులను నమోదు చేయడం సరైనది కాదని దీని పర్యావసనాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని శ్రీనివాస్ హెచ్చరించారు.అధికార అహంకారంతో జర్నలిస్టులపై కేసుల నమోదు చేస్తే తిరుగుబాటు బలంగా ఉండేలా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మోహన్ రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి,క్లైయిమెంట్ తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుల నరేందర్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ జర్నలిస్టులకు మద్దతుగా మాట్లాడారు. టీ జె ఎఫ్ టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీ కాంత్,జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఐ జె యు రాష్ట్ర నాయకులు మురారి ఎలెక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్,కార్యదర్శి మహేందర్, ఐ జె యు నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నామా పురుషోత్తం,టి జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దుంపటి భాస్కర్, మందుల ఉపేందర్,ఆర్ టీవీ ఉదయ్, 6టివి హరీష్, శ్రీధర్ శర్మ, చక్రవర్తి, అమరవరపు కోటేశ్వర రావు, రామిశెట్టి విజేత ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టెంజు నగర అధ్యక్షులు యాలమందల జగదీష్, కార్యదర్శి అశోక్ ఉపాధ్యక్షులు సాయి,కిరణ్, కల్యాణ్,సాయి, ,కొమ్ము ఉపేందర్,జీవన్ రెడ్డి వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, రంగా నాగేశ్వర రావు,బాబు,సతీష్, పృధ్వీ, శంకర్,ఫోటో గ్రాఫర్ యూనియన్ నాయకులు రాజు, మహేశ్, స్టార్ శ్రీను, రవి శంకర్ టి జె ఎఫ్ నాయకులు ముత్యాల కోటేశ్వరరావు, అంతోటి శ్రీనివాస్,నరేందర్, మోదుగు శ్రీధర్, నల్లమోతు శ్రీనివాస్,ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, కూరపాటి నరేష్,ఈశ్వరి, తోట గణేష్,బి శేఖర్ పాల్గొన్నారు.



## ముగిసిన అంగన్వాడీల శిక్షణ కార్యక్రమం

- మూడు రోజులపాటు అంగన్వాడి టీచర్లకు శిక్షణ.
- పోషణ్ భీ, పడాయ్ భీ కార్యక్రమం పై అవగాహన కల్పించిన సిడిపిఓ కవిత




**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అంగన్వాడి సెంటర్ల నుండి వచ్చిన అంగన్వాడీ టీచర్లకు గత మూడు రోజులుగా ఎంపీడీవో ఆఫీసులో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషణ్ భీ, పడాయ్ భీ అనే కార్యక్రమం పై కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కొత్త పథకాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో చేపట్టాలని నవ చేతన ఆధార్ శిలా అనే కొత్త పథకాలను తీసుకొచ్చారు ఇందులో భాగంగా మొదటిరోజు పూర్వ ప్రాథమిక విద్య, రెండవ రోజు పోషణ గురించి, చివరి రోజున పిల్లలకు గ్రోతింగ్ గురించి తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ సిడిపిఓ కవిత వివరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ అంగన్వాడీల్లో సరికొత్త పుస్తకాలు అందజేస్తామని, పిల్లలను విజ్ఞాన వంతులను చేసేలా అడుగులునవ చేతన, ఆధార్ శిల పేరుతో అంగ్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలను విజ్ఞాన వంతులను చేయడంలో తల్లి పాత్ర కీలకం. బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుంచే అమ్మ బిడ్డతో ఎన్నో అంశాలను పంచుకోవాలి. మరెన్నో ఊసులాడాలి. ఈ విషయాలను వివరిస్తూ అంగన్వాడీ టీచర్లు సరికొత్త ఆలోచనతో నవ చేతన, ఆధార్ శిల కార్యక్రమం గురించి అవగాహన కలిగి ఉండాలని, అంగన్వాడీ కేంద్రాలలో ఆధార్ శిల కార్యక్రమం లో భాగంగా గర్భిణీలు, బాలింతలు, ఐదేళ్ల వయస్సు పిల్లలకి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారని తెలియజేశారు, ఇవి చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు, ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి. అంగన్వాడీ కార్యకర్తలతో పాటు తల్లులు పిల్లలకు ఏయే విషయాలపై అవగాహన కల్పించాలి. పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆధార్ శిల కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమం ద్వారా 2030కల్లా పుట్టిన ప్రతి బిడ్డకు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వరకు పోషణతో పాటు పూర్వ ప్రాథమిక విద్య అందేలా చూడడం అని తెలియజేశారు. అదేవిధంగా పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీ టీచర్లతో ఈరోజు నేను నా దేశంలోని పిల్లలు, బాలికలు, మహిళలను పోషణ లోపం విముక్తులను చేస్తామని మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో సి డిపిఓ కవిత, సూపర్వైజర్ సావిత్రి, చిన్న సావిత్రి, లక్ష్మి , ఉమా, పుష్ప, యుడిసి రామారావు, మండలంలోని అంగన్వాడీ సెంటర్ల టీచర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తికి 25 లక్షలు అందజేత




**వేంసూర్ , సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి ):** వేంసూరు మండలం అడసరల్లపాడు గ్రామం నివాసి తాటికోండ పాండురంగాచారి పోస్ట్ ఆఫీస్ లో పాలసి తీసుకున్నారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సదరు వ్యక్తి మరణించగా పోస్ట్ ఆఫీస్ నుండి 25 లక్షలు అతని భార్య తాటికొండ పార్వతి కి గురువారం ఎస్పీ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఖమ్మం ఎస్పి వీరభద్ర స్వామి ఐపిపిబి మేనేజర్ రాజేష్ సత్తుపల్లి పోస్టల్ ఇన్స్పెక్టర్ జి రాజేష్ ఎం ఓ లు రాజా,రాజేంద్ర ప్రసాద్ జిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్యాని ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభించిన ఎస్సై హరిత



**కల్లూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :** కల్లూరు పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం రోడ్డు ప్రతాప్ మీసేవ ఎదురుగా డ్యాని ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి హరిత ముఖ్య అతిథిగా హాజరై ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్లర్ దిన దిన అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు, యజమాని కె. రాజాని అభినందించారు. అనంతరం రాజా మాట్లాడుతూ కల్లూరు మండ ల ప్రజలకు వివాహాది శుభకార్యములకు అన్ని కంపెనీల ఐస్ క్రీమ్స్ ఆరోగ్యకరమైన శీతల పానీయాలు మా వద్ద సరసమైన ధరలకు ఆర్డర్ల పై హోమ్ డెలివరీ చేయబడును, ఈ కార్యక్రమంలో పాస్టర్ సత్యా నంద, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. కాకర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల దమయంతి ఇటీవల మృతి చెందగా, మదర్ తెరిసా నాయుడు వెంకటేశ్వరరావు వారి తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా వారి దశదినకర్మ కావటంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మంత్రి శిష్యులు చల్లగుళ్ళ పుల్లయ్య అనారోగ్యంగా ఉండటంతో వారికి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గాదె చెన్నారావు,చలసాని సాంబశివరావు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## సి డి ఏ సంస్థ ఉచిత చేతిపంపుల ప్రారంభం



**కల్లూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:** కల్లూరు మండల పరిధి చుండ్రుపట్ల, పేరవంచ గ్రామాల్లో సి డి ఏ సంస్థ 1.60/-రూ. వ్యయంతో ఉచిత చేతి పంపులు నిర్మించారు. వెల్స్ ఫర్ లైఫ్ సంస్థ చైర్మన్ మైకేల్ వైజర్ సి డి ఏ సంస్థ కార్యదర్శి పి. ఎనోష్ కుమార్ ప్రారంభించారు. గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్స్, ఎన్టీఆర్ కాలనీ ప్రజల మంచినీటి కొరత గుర్తించి సి డి ఎ సంస్థ కార్యదర్శి ఎనోష్ కుమార్ ఉచిత చేతిపంపులు ఏర్పాటు చేశారు. తమ కాలనీ మంచినీటి సమస్య పై స్పందించి ఆర్థిక చేయూత అందించిన సి డి ఏ సంస్థ వారికి పూలమాల సత్కరించి పట్టు వస్త్రాలతో సన్మానించారు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటంనేని వెంకటేశ్వరరావు, మాగంటి ప్రభాకర్ రావు, వల్లపనేని రవి, డేవిడ్ రాజ్, తాళ్లూరి సుమన్, గొల్లమందల ప్రసాద్, బొక్క వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య, మాగంటి నగేష్, పూర్ణచంద్రరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్

- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రజా ఉద్యమ నాయకుడు, పోరాట యోధుడు ఎస్ డి జియావుద్దీన్
- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం
- ఉపాధ్యాయ ఉద్యమ సారథి, యుటిఎఫ్ ఉద్యమంలో చెరగని ముద్ర వేసిన జియావుద్దీన్
- మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- నిజాయితీ, నిస్వార్థ,నిగర్వి జియావుద్దీన్ సార్
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- పాలేరు నియోజకవర్గ సిపిఎం ఉద్యమంలో తిరుగులేని ముద్ర
- పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్
- ఎస్ డి జియావుద్దీన్ సంస్కరణ సభలో వక్తలు




**తిరుమయపాలెం, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి :** ఎస్ డి జియావుద్దీన్ సంస్కరణ సభకు హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు, సామాజిక కారుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్ అని అన్నారు. ఆయన మరణం సుబ్లేడు గ్రామం, కాక అందరి ప్రజలకు తీరని లోటు అన్నారు. స్థానిక సుబ్లేడ్ గ్రామంలో ఎస్డి జియావుద్దీన్ సంస్మాన సభ కు సిపిఎం పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శీను అధ్యక్షత వహించగా, ప్రజా ఉద్యమాల నాయకుడు, ఉపాధ్యాయ ఉద్యమ సారథి ఎస్ డి జివుద్దీన్ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తమ్మినేని వీరభద్ర మాట్లాడుతూ జియావుద్దీన్ తన జీవితకాలం గిరి పుత్రుల కోసం సర్వం చేశారని, తన పదవీ విరమణ తర్వాత సిపిఎం పార్టీలో పనిచేసి, ప్రజా ఉద్యమాలు నిర్మించారని ఆయన అన్నారు. జియావుద్దీన్ జీవితం నేటి యువతకు ఆదర్శమని , జియావుద్దీన్ ఆశయాలు ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ జియావుద్దీన్ సార్ నిజాయితీపరుడు,నిగరవి,నిస్వార్థపరుడు అని ఆయన చూపించిన బాటలో చివరి దాకా నడవాలని అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో జియావుద్దీన్ సిపిఎం పార్టీకి వెలలేని కృషి చేశారని, ఈ నియోజకవర్గంలో ఆయన చెరగని ముద్ర వేశారని అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ జియావుద్దీన్ వరసత్వాన్ని నిలబెడతామని, ఆయన ఏ సిద్ధాంతం కోసమైతే చివరిదాకా పని చేశారు, ఆ సిద్ధాంతం కోసమే చివరి దాకా పనిచేస్తామని ఆయన వరుసతో నిలబెడతామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శ్రీను, ఐద్వా నాయకురాలు చింతల మౌనిక మాట్లాడుతూ భవిష్య ఉద్యమాలు జియా ఆదర్శంతో పని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ జనరల్ మేనేజర్, జియావుద్దీన్ కుమారుడు ఎస్ డి జావిద్ మాట్లాడుతూ మా నాన్నగారి ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని, చివరి వరకు సిపిఎం పార్టీలో కొనసాగుతామని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, గొర్రెపటి రమేష్, సిపిఎం ఎల్ న్యూడెమోక్రసీ ప్రజా పందా మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తుళ్లూరు నాగేశ్వరరావు, వశపుంగు వీరన్న, దాసరి మహేందర్, పోలిపొంగు ముత్తయ్య, రామసాయం నరేష్ రెడ్డి, తంబూరి దయాకర్ రెడ్డి, కొప్పుల అశోక్, చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీనివాస్, మందుల ఎన్నబోయిన రమేష్, రావుల వెంకటరామిరెడ్డి, బింగి రమేష్, అంగిరేకుల నరసయ్య, కొమ్ము నాగేశ్వరరావు, నెర్సుల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోలే పొంగు సురేష్, ఇతర పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. కాలేజ్ లో లైబ్రరీ,పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావసరాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణనిచ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్దినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని,తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు.ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రి,ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షలో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామార్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొని రావచ్చని అన్నారు.సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ద్వారా



నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు.పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడినీ దూరం చేసుకోవాలని అన్నారు.ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని,ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని,ప్రతి రోజూ ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని, పాత విషయాలను,వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృధా చేయవద్దని అన్నారు.వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలక్ట్ కావడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, మైనారిటీ శాఖ ఆర్ఎల్సీ అరుణకుమారి, ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.